


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ విజేతలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందనలు

3

# ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా ఎగరాలి



- బీజేపీ అభ్యర్థుల గెలుపునకు తెలుగు ప్రజలు కృషి చేయాలి
- ఢిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం పెరిగింది
- 1995లో హైదరాబాద్ ఉన్నట్లుగా ఇప్పుడు ఢిల్లీ ఉంది
- ప్యాలెస్‌లు కట్టుకునేవారిని కాదు... ప్రజల కోసం పనిచేసేవారికి ఓటేయండి
- ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్‌లా ఢిల్లీలో కేజ్రీవాల్ శేషమహల్ నిర్మాణం
- ప్యాలెస్‌లోకి అడుగుపెట్టక ముందే ఏపీలో చిత్తుగా ఓడించారు... ఇక్కడా అదే జరగాలి
- ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తెలుగువారు ఏకపక్షంగా బీజేపీకి ఓటేయాలని పిలుపు

2




# అమ్మాయిల అద్భుతం!

## రెండోసారి మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ కైవసం

## తెలుగమ్మాయి త్రిష ఆల్‌రౌండ్ షో



12

భారత అమ్మాయిలు అద్భుతం చేశారు. మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్‌లో అదరగొట్టారు. తుది పోరులో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 11.2 ఓవర్లలో ఛేదించి విశ్వవిజేతలుగా నిలిచారు. తెలుగమ్మాయి, ఓపెనర్ గొంగడి త్రిష (44, 3/15) ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. గొంగడి త్రిష టోర్నీ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్లో సత్తా చాటింది. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా, ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్ అవార్డులు సొంతం చేసుకుంది.




## పెట్టిన బకాయిలు మరిచి ధర్నాలా!

# ఫీజు పోరు పేరిట వైసీపీ దగాకోరు రాజకీయం

- జగన్ రెడ్డి పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు
- బటన్ నొక్కుడుతో చేసిన బడాయి
- వేధింపులకు దిగిన విద్యాసంస్థలు
- విలవిల్లాడిన తల్లితండ్రులు
- సిగ్గు వదిలేసి తగుదునమ్మా అని ధర్నాలు

3

## అభివృద్ధితో కూడిన సంక్షేమం సీఎం చంద్రబాబుకే సాధ్యం

పథకాల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

- మంత్రి మండిపల్లి



4

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు..

# వేగంగా అడుగులు



- 6న కర్నూలుకు హైకోర్టు న్యాయమూర్తుల బృందం
- ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవనం పరిశీలన
- మంత్రి ఫరూక్ వెల్లడి

- వివరాలు 4లో..



## విద్యతోనే బీసీల అభ్యున్నతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

4

# ఢిల్లీ పీఠంపై - బీజేపీ జెండా ఎగరాలి



- బీజేపీ అభ్యర్థుల గెలుపునకు తెలుగు ప్రజలు కృషి చేయాలి
- ఢిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం పెరిగింది
- 1995లో హైదరాబాద్ ఉన్నట్లుగా ఇప్పుడు ఢిల్లీ ఉంది
- ప్యాలెస్‌లు కట్టుకునేవారిని కాదు... ప్రజల కోసం పనిచేసేవారికి ఓటేయండి
- ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్‌లా ఢిల్లీలో కేజ్రీవాల్ శేషమహల్ నిర్మాణం
- ప్యాలెస్‌లోకి అడుగుపెట్టక ముందే ఏపీలో చిత్తుగా ఓడించారు... ఇక్కడా అదే జరగాలి
- ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు
- తెలుగువారు ఏకపక్షంగా బీజేపీకి ఓటేయాలని పిలుపు



ఢిల్లీ (చైతన్యరథం): ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా ఎగరాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరపున తెలుగు ఓటర్లు ఉండే ప్రాంతంలో ఆదివారం రాత్రి సీఎం చంద్రబాబు ప్రచారం చేసి, తెలుగు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్లకుపైగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ ప్రజలకు కనీసం స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. దేశం స్వచ్ఛ భారత్‌లో దూసుకుపోతుంటే ఢిల్లీ మాత్రం మురికి కూపంలోకి వెళ్లిపోతోంది. ఢిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు పొలిటికల్ పొల్యూషన్ కూడా ఉంది. 1995లో హైదరాబాద్ ఉన్నట్లు ఇప్పుడు ఢిల్లీ కూడా ఉంది. అభివృద్ధి రాజకీయాలు, జీవన ప్రమాణాలు పెరగాలంటే కమలం గుర్తును గెలిపించుకోవాలి. ఢిల్లీ ఊపిరి పీల్చుకోవాలంటే మోదీ ఆక్సిజన్ కావాలని చంద్రబాబు అన్నారు.

### బీజేపీ గెలుపులో తెలుగువారు భాగమవ్వాలి

ఢిల్లీలో ఇంతమంది తెలుగువారు ఉంటారని అనుకోలేదు. ఢిల్లీలో స్థిరపడ్డ ప్రతి తెలుగు ఓటరు బీజేపీకి ఓటు వేసి గెలిపించాలి. తెలుగువారు ఢిల్లీలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు ఇది భారతీయులు, తెలుగువారి సత్తా. పెట్టుబడుల కోసం ఇటీవల దావోస్ వెళ్లినప్పుడు 650 మంది అక్కడ ఉన్నారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీని ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నారు. 1995లో ఐటీ గురించి మాట్లాడాను... ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాను. ఢిల్లీలోని ప్రజలు, ప్రత్యేకంగా తెలుగు తమ్ముళ్లు, చెల్లెల్లు ఇంటింటికెళ్లి బీజేపీ గెలుపు.. దేశ చరిత్రకే ఒక మలుపు అని చెప్పాలి. ఐటీలో భారతీయులను ఢీ కొట్టే వారు ఎవరూ లేరు. తెలుగువారు ప్రపంచంతా దూసుకుపోతున్నారు. దేశానికి యువత పెద్ద ఆస్తి. సరైన సమయంలో మన దేశానికి సరైన నాయకుడిగా మోదీ ఉన్నారు. మన దేశ బ్రాండ్ మార్మోగడానికి కారణం ప్రధాని మోదీ. 11 ఏళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణల్లో దేశాన్ని శరవేగంతో ముందుకు తీసుకెళ్తున్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా 2047 కల్లా దేశం నెంబర్ వన్ అవుతుంది. భారతీయులు శక్తివంతమైన జాతిగా మారతారు. కానీ ఢిల్లీకొస్తే చాలా బాధ కలుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు వచ్చి ఉండుంటే వాషింగ్టన్, న్యూయార్క్ నగరాలను ఢిల్లీ తలదన్నేది. ఉద్యోగాల కోసం ఇక్కడి నుంచి చాలామంది హైదరాబాద్, బెంగళూరు వెళ్లాలని చూస్తున్నారు. దీనికి కారణం ఇక్కడి పాలకులేనని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

### మురికి కూపంగా ఢిల్లీ

ఢిల్లీ అభివృద్ధి కావాలంటే బీజేపీ అధికారంలోకి రావాలి. ఈ దేశానికి రాజధాని అయిన ఢిల్లీ సమస్యల వలయంలో చిక్కుకుపోయి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. పదేళ్లు ఏం చేశారని అడిగితే స్కూళ్లు పెట్టామంటున్నారు. చదివిన వారికి ఉద్యోగాలు వచ్చాయా..? ఉద్యోగాలకు బెంగళూరు, హైదరాబాద్ వెళ్లడానికి కారణం ఇక్కడి పాలకులు. దేశం స్వచ్ఛ భారత్ వైపు దూసుకెళ్తుంటే.. ఢిల్లీ మాత్రం మురికి కూపంగా మారుతోంది. సరైన నీటి పైపులైన్లు లేక తాగునీరు కలుషితమౌతోంది. ఒక్కప్పుడు బీహార్ నుంచి ఇక్కడికి ఉపాధికి వచ్చేవారు... కానీ ఇప్పుడు దక్షిణ భారతదేశం వెళ్తున్నారు. అభివృద్ధి జరిగిన చోటకు వలసలు ఉంటాయని సీఎం చంద్రబాబు అన్నారు.

### బీజేపీ గెలిస్తేనే సంక్షేమ ఫలాలు

ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తుంది. హోలీ, దీపావళి పండుగకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇవ్వడంతో పాటు రూ.500కు సిలిండర్ అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పేదల వైద్యం కోసం రూ.5 లక్షలు, వృధ్యాప్య పెన్షన్లు రూ.2,500, వితంతువు, దివ్యాంగులకు రూ.3 వేలు ఇస్తుంది. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తుంది. గరీబ్ కళ్యాణ అన్న కింద 5 కేజీల బియ్యం ఉచితంగా ఇస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ప్యాలెస్‌లు కట్టుకునే వారు పాలకులుగా వద్దు

ఢిల్లీ వాసులకు తాగునీరు అందించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైంది. ప్రధాని అమృత్ కింద ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు ఇచ్చేందుకు మోదీ సంకల్పించారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీని కూడా అసమర్థ ఆప్ ప్రభుత్వం వినియోగించుకోలేదు. అధికారంలో బీజేపీ ఉండుంటే మోదీ నాయకత్వంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఢిల్లీ స్వచ్ఛంగా ఉంటుంది. యమునా నదిని శుద్ధి చేస్తానని కేజ్రీవాల్ ప్రగల్భాలు పలికారు...పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు చేస్తారా.? మోదీ నాయకత్వంలో గంగానది ప్రక్షాళన జరుగుతోంది.. యమునా శుద్ధి జరగాలంటే మోదీకే సాధ్యం. ఆప్ పాలనలో అభివృద్ధి లేదు, రోడ్లు లేవు, మౌలిక సదుపాయలు లేవు. గాలి కాలుష్యం అయితే తట్టుకోలేనంతగా ఉంది. దేశవ్యాప్తంగా గెలిచి వచ్చిన ఎంపీలు ఇక్కడ ఉండే ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉన్నాయి. అధికారం కోసం కాదు... ప్రజాసేవ కోసం రాజకీయాలు చేయాలి. ఆయారాం, గయారాంలు కాదు.. సుస్థిర పాలన ఉండాలి. ప్యాలెస్‌లు కట్టుకునేవారిని కాదు... ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేసేవాళ్లను ఎంచుకోండి. షహదారా ఎమ్మెల్యేగా సంజయ్ గోయల్‌ను గెలిపించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.




### ప్రత్యర్థి పార్టీకి డిపాజిట్లు రాలేదు

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిపి పోటీచేస్తే ప్రత్యర్థి పార్టీ గల్లంతైంది. డిపాజిట్లు కూడా తెచ్చుకోలేకపోయింది. 7 నెలల్లోనే రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చాం. డబుల్ ఇంజన్ సర్కారు రావాలంటే బీజేపీ గెలిపించాలి. బీజేపీ గెలిస్తే ఢిల్లీని మోదీ అభివృద్ధిలో పరిగెత్తిస్తారు. ప్రపంచ నేతలు వచ్చినప్పుడు ఢిల్లీని చూసి ఇలా ఉందేంటి అంటే మనకు బాధకలుగుతోంది. ఉచిత రేషన్ నుంచి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల వరకు, జల్ జీవన్ మిషన్ నుంచి డిజిటల్ ఇండియా వరకు దేశ భవిష్యత్ కోసం మోదీ అనేక చర్యలు చేపట్టారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు చేపట్టారు. నూతన బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని భ్రష్టు పట్టించి నాశనం చేసింది. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టు పట్టించారు. పంజాబ్ ఒకప్పుడు దేశాన్ని రక్షించడానికి మందుండటంతో పాటు ఆహారాన్ని అందించేంది. అలాంటి రాష్ట్రం ఆప్ పాలనలో ఆర్థికంగా బలహీనపడింది. ప్రజలకు ఏం కావాలో ఇస్తూనే భవిష్యత్ ప్రణాళిక రూపొందించేట్లుగా నాయకులుండాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్యాలెస్‌లోకి ప్రవేశించకముందే ఓడించండి

ఏపీలో రుషికొండ ప్యాలెస్ కట్టారు. ఆ ప్యాలెస్‌లోకి ప్రవేశించేలోపే జగన్ ఇంటికి వెళ్లాడు. ఢిల్లీలో కూడా కేజ్రీవాల్ బ్రహ్మాండమైన శేషమహల్ కట్టారు. ఆ శేషమహల్‌లోకి ప్రవేశించడానికి ముందే చిత్తుగా ఓడించాలి. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు. ఒకప్పుడు దేశ విభజనను సర్దార్ వల్లాభాయ్ పటేల్ అడ్డుకుని ఏకం చేశారు. అటువంటి గట్టి నాయకుడు మోదీ.. టీం ఇండియా నినాదంతో ప్రపంచంలో నెంబర్ వన్‌గా చేయాలని పని చేస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా ఒక్కటిగా ఉండాలి. మీకు అండగా, తోడుగా నేనుంటానని సీఎం చంద్రబాబు అన్నారు.








# దేశానికే గర్వకారణం

## మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): టీ 20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత మహిళల అండర్-19 జట్టుకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. సమష్టి కృషి, దృఢ సంకల్పం, పట్టుదలతో దక్షిణాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేశారని ప్రశంసించారు. దేశానికి కీర్తి తీసుకురావడమే కాకుండా, అసంఖ్యాక యువతులను స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ విజయం పట్ల దేశం మొత్తం గర్విస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.

### దేశఖ్యాతిని పెంచారు: మంత్రి లోకేష్



**- తెలుగమ్మాయి త్రిష ప్రదర్శన గర్వకారణమని ప్రశంస**

అమరావతి (చైతన్యరథం): డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టి రెండో సారి మహిళల అండర్-19 టీ-20 క్రికెట్ వరల్డ్ కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. మన అమ్మాయిలు సమష్టి ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఓడించి అంతర్జాతీయ స్థాయిలో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని కొనియాడారు. టోర్నీ మొత్తం తనదైన బ్యాటింగ్, బౌలింగ్‌తో అద్భుత ప్రదర్శన చేసిన తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష అందరికీ గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. భారత మహిళల జట్టు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

### దేశఖ్యాతిని చాటిచెప్పారు: మంత్రి అచ్చెన్నాయుడు



అండర్-19 ఉమెన్స్ టీ20 ప్రపంచ కప్ సాధించిన భారత్ జట్టు క్రీడాకారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు. ఫైనల్లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడం గర్వకారణమన్నారు. గెలుపులో కీలక పాత్ర పోషించిన మన తెలుగమ్మాయి త్రిషకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజేతలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో బాలికలు క్రీడల్లో రాణించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

### దేశానికే గర్వకారణం: మంత్రి మండిపల్లి



మహిళ అండర్ 19 టీ 20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియాకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ప్రపంచకప్ గెలిచిన భారత్ విశ్వవిజేతగా అవతరించటం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అండర్-19 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో మన అమ్మాయిలు జయభేరి మోగించడం దేశానికి గర్వకారణమన్నారు. ఫైనల్లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించడం గర్వంగా ఉందన్నారు. తెలుగమ్మాయి త్రిష అద్భుతమైన ప్రదర్శనతో భారత్ విజయాన్ని అందుకోవటం మరింత గర్వకారణమని మంత్రి మండిపల్లి అన్నారు.

### అద్భుతమైన విజయం: మంత్రి కొలుసు పార్థసారథి



మహిళల అండర్ 19 క్రికెట్ ప్రపంచ కప్ పోటీల్లో విజయం సాధించిన భారత జట్టుకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. దక్షిణాఫ్రికా జట్టుపై భారత మహిళా జట్టు అద్భుతమైన ఆటను ప్రదర్శించి 9 వికెట్లతో ఘన విజయం సాధించిందన్నారు. మహిళల జట్టు ఇటీవల వరుస విజయాలు సాధించడం వారి పోరాట పటిమకు నిదర్శనం అని కొనియాడారు. జుట్టులో తెలుగమ్మాయి త్రిష చక్కటి అవకాశాన్ని అందిపుచ్చుకుని రాణించడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ క్రికెట్ జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నానన్నారు.

### చారిత్రాత్మక విజయం: మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



మహిళల అండర్ - 19 టీ 20 ప్రపంచ కప్ పోటీల్లో విశ్వ విజేతగా నిలిచిన భారత జట్టుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. డిపెండింగ్ ఛాంపియన్‌గా వరల్డ్ కప్ ఫైనల్ లో అడుగుపెట్టిన భారత టీమ్.. అద్భుతమైన పోరాట పటిమతో దక్షిణాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయం సాధించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో.. వరుసగా రెండోసారి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో.. అసాధారణ ప్రతిభ కనబరిచిన తెలుగు క్రికెటర్ గొంగడి త్రిషపై మంత్రి ప్రశంసలు కురిపించారు. టోర్నీ ఆద్యంతం తన ఆట తీరుతో ఆకట్టుకుని.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ - ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన గొంగడి త్రిష.. యావత్ మహిళా లోకానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. వరుసగా రెండోసారి విశ్వ విజేతగా భారత మహిళల క్రికెట్ టీమ్ గెలుపొందడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమన్నారు.

### దేశం గర్విస్తోంది: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



అండర్-19 మహిళల టీ-20 వరల్డ్ కప్ ఫైనల్‌లో సౌత్ ఆఫ్రికా జట్టుపై ఘన విజయం సాధించి వరుసగా రెండోసారి ప్రపంచకప్‌ను సొంతం చేసుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అభినందనలు తెలియజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో మన అమ్మాయిల ఆటతీరును చూసి భారతావని గర్విస్తోందన్నారు. ఇలాగే మరిన్ని విజయాలతో దేశ కీర్తి ప్రతిష్టలను ముమ్ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## పెట్టిన బకాయిలు మరిచి ధర్నాలా!

# ఫీజు పోరు పేరిట వైసీపీ దగాకోరు రాజకీయం

**- జగన్ రెడ్డి పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్ల**

**- బటన్ నొక్కుడుతో చేసిన బడాయి**

**- వేధింపులకు దిగిన విద్యాసంస్థలు**

**- విలవిల్లాడిన తల్లితండ్రులు**

**- సిగ్గు వదిలేసి తగుదునమ్మా అని ధర్నాలు**

అమరావతి (చైతన్యరథం): నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందంగా తయారయింది వైసీపీ బ్యాచ్ పరిస్థితి. ఈ నెల ఐదవ తేదీన వైఎస్సార్‌సీపీ చేపట్టే 'ఫీజుపోరు' కార్యక్రమం పోస్టర్‌ను వైసీపీ దొంగల ముఠా అంతా కలిసి విడుదల చేయడం విడ్డూరంగా ఉంది. దీనికి అనుమతివ్వాలని ఈసీకి లేఖ రాయడం మరీ వింతగా ఉంది. పేద విద్యార్థులు చదువు, ఉద్యోగాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పెట్టిన భిక్ష అని పదేపదే వాగుతున్న జోగి రమేష్ తన పిచ్చి మాటలతో ప్రజలను భిక్షగాళ్లను చేసేశాడు. ప్రజలను భిక్షగాళ్లతో పోలుస్తున్న వైసీపీ నేతలకు అసలు నాయకులుగా కొనసాగే అర్హత ఉందా అనే ప్రశ్న తలెత్తుతోంది. గతంలో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని విద్యా దీవెనగా మార్చి తామేదో ఘనకార్యం చేసి కొత్తగా పథకాన్ని సృష్టించినట్లు సిగ్గులేకుండా జగన్ ప్రచారం చేసుకున్నాడు. గతంలో విద్యార్థుల తరుపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసేది. కానీ జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటంతో విద్యా దీవెన అంటూ విద్యార్థులను, వారి తల్లితండ్రుల్ని దారుణంగా మోసం చేశాడు. తల్లుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామంటూ ప్రచార పటోటాపానికి తెరతీశాడు. తన వికృత మనస్తత్వంతో ఖాతాలో ఎప్పుడు వేస్తాడో, ఎప్పుడు వేసేవాడో తెలీకుండా మాయ చేశాడు. కళాశాల యాజమన్యాలు మాత్రం విద్యార్థులను తీవ్రంగా వేధించాయి. కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపేసి, పరీక్షలు రాయనిచ్చేది లేదని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశాయి. అవమానించాయి. ఇంత జరగుతున్నప్పటికీ జగన్ తన వికృత చేష్టలను వదల్లేదు. దిగిపోయే ముందు కూడా బటన్ నొక్కి డ్రామా ఆడాడు. బకాయిల కుప్ప పెట్టి పోయాడు.

2014-2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చేశారు.జగన్ రెడ్డి పాలనలో కేవలం 9లక్షల మందికి అదీ కూడా విడతల వారీగా ఇచ్చాడు.దాదాపు 7లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గులేకుండా మాట్లాడడం వైసీపీ వాళ్ళకే చెల్లింది.విద్యా దీవెన అని గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయించి విద్యార్థులను ముప్పు తిప్పలు పెట్టాడు. వారిని మానసిక క్షోభకు గురి చేసిన నీచుడు జగన్మోహన్ రెడ్డి. వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిల వల్ల డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిపుల్ ఐటీ, ఇతర కోర్సులు పూర్తి చేసినప్పటికీ ఉన్నత విద్య చదివే అవకాశం లేక కొందరు, ఉద్యోగావకాశా లు కోల్పోయి మరికొందరు విద్యార్థులు సతమతమయ్యారు. ఇంత చేసిన వైసీపీ మూకలు ఏ మొహం పెట్టుకుని ధర్నా చేస్తున్నారని విద్యార్థులు, వారి తల్లితండ్రులు నిలదీస్తున్నారు. వైసీపీ దరిద్రపు పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో 2022లో శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన ఓ యువతి.. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ముందే కిరోసిన్ పోసు కొని ఆత్మ హత్యకు ప్రయత్నించటం నిజమో..కాదో జగన్ రెడ్డి చెప్పాలి. 2021-22 విద్యాసంవత్సరంలో 4వ క్వార్టర్ నగదు విడుదల చేయకపోవ డంతో విజ యవాడలోని ఓ కాలేజీ యాజమాన్యం రూ.60 వేల ఫీజు కట్టాలని ఓ విద్యార్థికి తాఖీదు ఇచ్చింది లేదంటే పరీక్షలు రాయనీయబోమ ని ఇబ్బంది పెట్టింది నిజామా కాదా?చిత్తూరు జిల్లాలోని ఓ ప్రముఖ కాలేజీకి గత ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ నిధులను బకాయి పెట్టడంతో 2018-19లో పూర్తిచేసిన కోర్సుకు సంబంధించిన రూ.57 వేల ఫీజు బకాయిని 15 రోజుల్లో చెల్లించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాలేజీ నుంచి లీగల్ నోటీసు అందింది నిజమా.. కాదా? విద్యార్థులను ఫీజు కోసం లీగల్ నోటీసులు అందుకునేలా చేసిన వైసీపీ వాళ్ళు నేడు ధర్నాల పేరిట డ్రామాలకు దిగటం చేయడం సిగ్గుచేటు. సిగ్గు అనే మాటకు అర్థం తెలియని వాళ్ళు సైతం విద్యార్థులపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదం. 2023, డిసెంబర్ 17న నెల్లూరు జిల్లా కావలిలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు అందలేదని దాదాపు 30మంది ఫైనల్ ఇయర్ నర్సింగ్ విద్యార్థులను నర్సింగ్ కళాశాల నుండి బయటకు పంపేసింది నిజమా.. కాదా? వైసీపీ దొంగల ముఠా వీటికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది.



ఇవ్వని ఫీజులకు కూడా పెద్ద పెద్ద పేపర్ ప్రకటనలు ఇచ్చుకుని బాకా కొట్టుకుంది మీరు కాదా? జగన్ రెడ్డి పదవి నుండి దిగిపోయే ముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ - రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు - రూ.989 కోట్లు, పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కింద రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టాడు. అందినకాడికి దోచుకున్నాడు. బెంగళూరు ప్యాలస్‌లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్ రెడ్డి తాను పెట్టిన బకాయిల గురించి, దోపిడీ గురించి సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా కాలేజీలకే నేరుగా ఫీజులు చెల్లించే విధానాన్ని మార్చేసి తల్లుల ఖాతాలకే అని జగన్ రాజకీయ అవసరం కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆ ఫీజులు కూడా విడతల వారీ చెల్లింపులు అన్నాడు, కాలేజీలు అంగీకరించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు మంచి పేరున్న కాలేజీలకు దూరమయ్యారు... ఈ పాపం నీది కాదా జగన్ రెడ్డీ అని వారంతా ప్రశ్నిస్తున్నారు.

5 ఏళ్లకు నాలుగు విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే రూ.4,271 కోట్ల బకాయిలు పెట్టిన జగన్ రెడ్డే అసలు 420. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసింది. వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికేట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నది. విద్యార్థులను ఫీజు కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కళాశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇవేమీ పట్టని జగన్ రైతుపోరు అన్నాడు, అట్టర్ ఫ్లాప్ అయింది, అయినా సిగ్గులేని రాజకీయ నేత జగన్ రెడ్డికి బుద్ధి రాదు. ఫీజు పోరు పేరుతో కొత్త నాటకం మొదలెట్టాడు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని చూస్తే సైకోకు మనశ్శాంతి ఉండదు. ప్రజల చేత పేడ నీళ్లు మొహం మీద కొట్టించుకునే దాకా వైసీపీ నేతలకు కుదురుండదు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు..

# వేగంగా అడుగులు



- 6న కర్నూలుకు హైకోర్టు న్యాయమూర్తుల బృందం
- ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవనం పరిశీలన
- మంత్రి ఫరూక్ వెల్లడి

నంద్యాల (చైతన్యరథం): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే స్థలాన్ని ఎంపిక చేసేందుకు న్యాయమూర్తుల బృందం అక్కడ పర్యటించనుంది. ఈ విషయాన్ని ఏపీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. నంద్యాలలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై కీలక వివరాలు వెల్లడించారు. బెంచ్ ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6వ తేదీన హైకోర్టు న్యాయమూర్తుల బృందం కర్నూలుకు వస్తున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. దిన్నెదేవరపాడు వద్ద ఉన్న ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవనాన్ని వారు పరిశీలిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కర్నూలులో త్వరితగతిన హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు.

మరోవైపు కర్నూలులో 15 మంది న్యాయమూర్తులు ఉండటానికి ఉన్న సౌకర్యాలపై వివరాలు ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనవరి 29న కర్నూలు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. న్యాయమూర్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు, కోర్టు గదులు, కోర్టు కాంప్లెక్స్, సిబ్బంది కోసం గదులు, న్యాయవాదుల వసతి వంటి వివరాలపై పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని లేఖ రాశారు. హైకోర్టు రిజిస్ట్రార్ లేఖపై స్పందించిన కర్నూలు కలెక్టర్.. హైకోర్టు కోరిన సౌకర్యాలతో భవనాలు ఉన్నాయా లేవా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆర్ అండ్ బీ సూపరింటెండెంట్ ఇంజినీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవోలకు లేఖ రాశారు. దీంతో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై కదలిక వచ్చింది. ఇదే సమయంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సీనియర్ న్యాయమూర్తులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. నలుగురు జడ్జిలతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఈ నెల ఆరో తేదీన కర్నూలులో పర్యటించనుంది. కర్నూలు నగరం శివార్లలోని దిన్నెదేవరపాడు వద్ద ఉన్న ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవనాన్ని ఈ కమిటీ పరిశీలించనుంది. దిన్నెదేవరపాడులో ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి నూతన భవనాన్ని సుమారు రూ.25 కోట్లతో గతేడాది అధికారులు అత్యాధునికంగా నిర్మించారు. ఇందులో న్యాయస్థానం అవసరాలకు ఉపయోగపడే నాలుగు విశాలమైన హాళ్లు, ప్రత్యేక గదులు అందుబాటులో ఉన్నాయి. ఈ భవనానికి అనుబంధంగా ఉన్న అతిథిగృహం, అందులోని నాలుగు సూట్ రూములను వినియోగించుకోవచ్చు. వీటన్నింటికి సంబంధించి అధికారులు ప్రాథమిక ప్రతిపాదనలను హైకోర్టు రిజిస్ట్రార్‌కు పంపించారు. మరోవైపు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తామని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై చర్యలు చేపడుతోంది.

## విద్యతోనే బీసీల అభ్యున్నతి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



మంగళగిరి (చైతన్యరథం): విద్యతోనే బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను మంగళగిరిలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ సంక్షేమ శాఖను అప్పగించి, సీఎం చంద్రబాబునాయుడు తనపై గురుతర బాధ్యతలు పెట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యలోనూ బీసీ బిడ్డలు రాణించాలని, ఆనాడే పాలించే స్థాయికి చేరుకోగలమన్నారు. వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చెప్పలేపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయకులు కేసన శంకరరావు, బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకూ మేలు చేకూర్చేలా కేంద్ర బడ్జెట్

**- మంత్రి పార్థసారథి**



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలవారికి మేలుచేసేలా ఉనాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ప్రత్యేకించి మధ్య తరగతి వారికి ఆదాయ పన్ను వెసులుబాటు ఊరట కలిగిస్తుందన్నారు. 12 లక్షల రూపాయల వరకు మినహాయింపులు ఇవ్వడం హర్షణీయం. రైతులకు కిసాన్ క్రెడిట్ పరిమితిని 3 నుంచి 5 లక్షలకు పెంచడం, ఎంఎస్ఎంఈలకు వరాలు ప్రకటించడంతో వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు చేయూతనిచ్చి రుణాల బాధ నుంచి తప్పించినట్లయింది. పోలవరం, విశాఖ ఉక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం శుభ పరిణామం. గత ప్రభుత్వం అటకెక్కించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంట్ గా 12,157 కోట్లు, స్టీల్ ప్లాంటుకు 3295 కోట్ల కేటాయింపులతో ఇక పరుగులు పెట్టడం ఖాయం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను ప్రతిబింబించేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయనిపిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వీటిద్వారా మరింత ఊతం లభిస్తుంది. కేంద్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉన్నందున ప్రజలకు మా ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరింత త్వరగా పూర్తి చేస్తామన్న గట్టి నమ్మకం కలిగిందని మంత్రి పార్థసారథి అన్నారు.

## సమష్టి కృషితో క్రీడల అభివృద్ధి

- అనంతపురం ఆర్‌డీటీ స్పోర్ట్స్ అకాడమీని సందర్శించిన శాప్ చైర్మన్ రవినాయుడు
- ఆర్డీటీ క్రీడా సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం చేయాలని పిలుపు



అనంతపురం (చైతన్యరథం): సమష్టి కృషితో క్రీడల అభివృద్ధి సాధ్యమని, అనంతపురం జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్డీటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్.. ఏపీ స్పోర్ట్స్ అథారిటీతో అనుసంధానమైతే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీని శాప్ చైర్మన్ రవినాయుడు ఆదివారం సందర్శించారు. తొలుత ఆర్డీటీ స్పోర్ట్స్ కాంప్లెక్సులోని క్రికెట్ స్టేడియంతోపాటు, వివిధ క్రీడా కోర్టులు, స్పోర్ట్స్ హాస్టళ్లను ఆయన పరిశీలించారు. సందర్భంగా అకాడమీలో వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, ఆంధ్రా, భారత క్రీడా జట్లను ఆయన పరిచయం చేసుకోవడంతోపాటు ఇండియన్ సాఫ్ట్‌బాల్ ఉమెన్ టీమ్ ఆటను వీక్షించారు. అనంతరం అకాడమీలోని క్రీడల శిక్షణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్పోర్ట్స్ హాస్టళ్ల నిర్వహణపై నిర్వాహకులను ఆరా తీశారు. దీనిపై అకాడమీ నిర్వాహకులు స్పందించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ నిర్వహణ, అకాడమీ లక్ష్యాలను వివరించారు. 2000 సంవత్సరం నుంచి ప్రణాళికాబద్ధంగా ఆర్డీటీలో క్రీడలను నిర్వహిస్తున్నామని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో 120కి పైగా అకాడమీకి సంబంధించిన స్పోర్ట్స్ క్లబ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారులు, యువతే లక్ష్యంగా, వారిలో లైఫ్ స్కిల్స్‌ను పెంపొందించేందుకు ఆర్డీటీ కృషి చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన పలువురు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. క్రీడలతోపాటు విద్యనందించాలనే లక్ష్యంతో ఆర్డీటీ ముందుకెళ్తుందన్నారు.

ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ క్రీడావసతులు ఆర్డీటీలో ఉన్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాప్రమాణాలతో క్రీడావసతులు నెలకొల్పడం అనంతపురం క్రీడాకారుల అదృష్టమన్నారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీతో ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీ అనుసంధానమైతే క్రీడల్లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. శాప్, ఆర్డీటీ సమన్వయమైతే అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడంతోపాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడావసతులను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయగలమన్నారు. క్రీడల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉన్నాయని, ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయాలనేది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆర్డీటీ ప్రత్యేకంగా ఒక క్రీడను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీకి శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. క్రీడాకారులకు ప్రయోజనకరంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమీలను విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్లు సాయికృష్ణ, వంశీకృష్ణ, డీఎస్డీఓ ఉదయభాస్కర్, డీఎస్ఏ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధితో కూడిన సంక్షేమం సీఎం చంద్రబాబుకే సాధ్యం

## పథకాల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి (చైతన్యరథం): సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కలిసికట్టుగా అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సాధ్యమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ...గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. గత 5 సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని దివాళా తీయించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వైసీపీ నేతల అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అవ్వ, తాతలకు ఇచ్చే పెన్షన్‌తో వారు సమాజంలో గౌరవంగా బతుకుతూ సంతోషంగా జీవిస్తున్నారన్నారు. మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. డీఎస్సీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూస్తామని, మంచి మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. ఉచిత గ్యాస్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే ప్రజలు తీసుకున్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు.









# వైభవంగా రథసప్తమి వేడుకలు ప్రారంభం

### ◆పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్

అరసవల్లి (చైతన్యరథం) శ్రీకాకుళంలోని అరసవల్లి సూర్యదేవాలయంలో రథసప్తమి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉదయం సామూహిక సూర్యనమస్కారాలతో ప్రారంభమైన ఈ వేడుకలకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు హాజరయ్యారు. సుమారు 4వేల మంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా సూర్యదేవాలయం వద్ద రద్దీ నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు మూడు రోజులపాటు కొనసాగనున్నాయి. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమీపంలోని డచ్ భవనం వద్ద హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు చేశారు. నిర్దేశిత రుసుంపై 8 నిమిషాలపాటు హెలీకాప్టర్‌లో తిరిగే అవకాశం కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ సేవలను అందుబాటులో ఉంచారు. హెలికాప్టర్ రైడ్ కోసం పెద్ద ఎత్తున యువత తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. హెలికాప్టర్ రైడ్, ఇతర ఏర్పాట్లను రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. సాయంత్రం లేజర్ షోతో పాటు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

### అరసవల్లికి మన్యం లడ్డులు

గిరిజనులు తయారు చేసిన చిరుధాన్యాల లడ్డూలను రథసప్తమి వేడుకల్లో వినియోగించనున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి చెందిన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో సీతంపేట మండలంలోని పెదరామకు చెందిన మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో ఆర్జు సంస్థ, నాబార్డు, వాసన్ సహకారంతో 10 వేల చిరుధాన్యాల లడ్డూలు తయారు చేశారు. వీటిని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాకుళం పంపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డు డైరెక్టర్ సన్యాసిరావు, రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవో బి.శంకరరావు, సందీప్ ఉన్నారు.



## ముత్యాలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ

### ◆పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి దంపతులు

మక్కువ (చైతన్యరథం): మండలంలోని కవిరిపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జయకుమార్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. మంత్రి కుల దేవత అయిన ముత్యాలమ్మ ఆలయం శిథిలావస్థకు చేరింది. మంత్రిగా బాధ్యతలు చేట్టిన అనంతరం ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలసి పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

ఆనందపురం: గుడిలోవ విజ్ఞాన విహార ఆవాస విద్యాలయంలో ఆదివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానాన్ని నిర్వహించారు. ఈ మేరకు పిల్లలు తల్లిదండ్రులు శ్రీ సరస్వతిదేవి పూజను నిర్వహించారు. తమ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సరస్వతి మాత హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన విహార ప్రతినిధులు పాల్గొన్నారు.



## 14 ఏళ్ల తరువాత సాలూరు శ్రీ శ్యామలాంబ తల్లి అమ్మవారి పండుగ

### ◆మే 18, 19, 20 తేదీల్లో జరపాలని నిర్ణయం



సాలూరు (చైతన్యరథం): సాలూరు పట్టణంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే శ్యామలాంబ అమ్మవారి పండుగ ఈ సంవత్సరం మే 18, 19, 20 తేదీల్లో జరపాలని పెద్దలు నిర్ణయించారు. ఈ నిర్ణయం పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు.

ఈ వేడుకను సజావుగా నిర్వహించేందుకు గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శ్యామలాంబ అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాలూరు యువరాజు అనువంశిక ధర్మకర్త విక్రమ చంద్ర సన్యాసిరాజు, మాజీ శాసనసభ్యులు భంజ్ దేవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు, కమిటీ సభ్యులు హాజరై పండుగ ఏర్పాట్లపై చర్చించారు.

## ఉత్సాహంగా 'యునైటెడ్ బై యూనిక్' వాకథాన్

విశాఖపట్నం: విశాఖపట్నం మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో "యునైటెడ్ బై యూనిక్" అనే థీమ్‌తో వాకథాన్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ఏదైనా అనుమానం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య విధానం ఎంతో అడ్వాన్స్‌గా ఉందని వైద్య పరీక్షలకు సంబంధించి నూతన ఆవిష్కరణలు జరిగాయని ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెరుగుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు, ఆరోగ్య సంస్థలు, మెడికల్ కాలేజిలు, వైద్య సంఘాలతో మొత్తం 3000మంది వాకథాన్‌లో పాల్గొన్నారు.



## భీమునిపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల శత వసంతాల ఉత్సవాలు

### ◆ముఖ్య అతిథిగా హాజరైన గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం (చైతన్యరథం): వారంతా ఒకప్పుడు చదువులమ్మ ఒడిలో ఓనమాలు దిద్దిన విద్యార్థులు. నేడు వారంతా పెద్దరికంలోకి వచ్చినా ఆ చదువులమ్మ చెంతన వయసు, హెూదాలను మరిచి చిన్న పిల్లలైపోయారు. ఒరేయ్ బాగున్నావా... అరేయ్.. నన్ను గుర్తుపట్టలేదా? అంటూ ఆప్యాయంగా స్నేహితులను పలకరించుకున్నారు. వీటన్నింటికీ భీమునిపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికైంది. చదువుల తల్లి సరస్వతీ దేవి కొలువైన ఈ పాఠశాల శత వసంతాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 1924లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇక్కడ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసింది. ఈ శతాబ్ది ఉత్సవానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా శత వసంతాల పైలాను ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు. ముందుగా పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు పి.వి.జగన్మోహనరావును సత్కరించారు. శత వసంతాల సావనీర్‌ను ఆవిష్కరించి, పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్న పలువురు పూర్వ విద్యార్థులను సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వందలాదిగా తరలి వచ్చారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మైలపల్లి షణ్ముఖరావు, మైలపల్లి లక్ష్మణరావు, కంటుభుక్త ముత్యాల నాయుడు, అత్తిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోన్-2
కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమండ్రి, ఏలూరు
చైతన్యరథం







ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

# పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపిద్దాం

## ◆ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు

ప్రత్తిపాడు (చైతన్యరథం): ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో టీడీపీ కార్యాలయం వద్ద ఆదివారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ నియోజవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో నిర్వహించిన అవగాహన సదస్సుకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాలను అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పోలవరం, అమరావతి, రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి అనేక అంశాల్లో మెరుగైన ఫలితాలను సాధించామని ఎమ్మెల్యే అన్నారు.

యువత భవిష్యత్తు కోసం, భావితరాల ప్రగతి కోసం ప్రణాళికలు వేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి అనే అంకితభావంతో పనిచేసే వ్యక్తులు మనకు నాయకులుగా ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని సత్య ప్రభ అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ గానీ, దావోస్ వేదికగా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు చంద్రబాబు నాయుడు చేసిన కృషి రాష్ట్ర యువత పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. ఎన్డీఏ కూటమి పనితీరు చూసి ఆ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజశేఖర్‌కి పట్టభద్రులు అందరూ మద్దతు ప్రకటించాలని కోరారు. పేరాబత్తుల పేరు ఎదురుగా ఒకటి నెంబర్ వేసి అఖండ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్‌డిఏ శ్రేణులు పాల్గొన్నాయి.

### ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం

పిఠాపురం (చైతన్యరథం): ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పిఠాపురంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా పిఠాపురం నియోజకవర్గానికీ అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పి.గోవింద్ సత్యనారాయణ విచ్చేశారు. పిఠాపురం తెలుగుదేశం పార్టీ



ఇంచార్జి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అధ్యక్షతన ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం మండల, టౌన్ పార్టీ ప్రెసిడెంట్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జిలు, ఎంఎల్‌సీ బూత్ కన్వీనర్, కౌన్సిలర్, ముఖ్య నాయకులతో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతు నియోజకవర్గంలో ని పట్టభద్రులు అందరి మొబైల్ నెండబర్లు సేకరించడం, ప్రతీ 30మంది ఓటర్లుకు ఒక ఇన్చార్జిని నియమించడం, పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేయడం, ఎంఎల్‌సి 12 బూత్‌లకు వేరుగా వాట్సాప్ గ్రూప్స్ క్రియేట్ చేయటం, ప్రతీ ఓటర్‌తో ఫోన్‌లో మాట్లాడి, కూటమి బలపరిచిన అభ్యర్థికీ తమ మొదటి ఓటు వేయాలని అభ్యర్థించడం, డోర్ టూ డోర్ ఎన్నిక ప్రచారం చేయడం, ఓటర్‌ను గుర్తించడం చేయాలని సూచించారు.

అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ విజయం సాధించిందని, అదే విధంగా ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎన్నికలలో జిల్లాలోనే పిఠాపురం నుండీ అత్యధిక మెజారిటీ ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర గెలుపునకు మీరందరూ కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రచారం కూటమి నాయకులతో కలసి వెళ్ళి ప్రతీ ఓటర్‌ను ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్ 60 శాతం అయినదని, 100 శాతం పూర్తి చేయాలనీ, నాన్ లోకల్ ఓటర్లను గుర్తించాలని కోరారు.

### పేరాబత్తుల గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

ముమ్మిడివరం (చైతర్యరథం): ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ముమ్మిడివరం మండలం, నగర పంచాయతీ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు అర్ధాన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్‌గా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణంనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూటమి నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి వార్డు ఇన్‌చార్జిలకు బాధ్యతలు అప్పజెప్పి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఓటర్ దగ్గరకు వెళ్లి పేరాబత్తులకు ఓటు వేయాలని ఓటర్‌ను అభ్యర్థించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, గొల కోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి దుర్గారావు, టీడీపీ యూత్ లీడర్ రావాడక గణపతి రావు, గుద్దటి జమ్మి, దూడల స్వామి నాయుడు, గొల్లపల్లి ధర్మారావు, పిల్లి నాగరాజు, చిక్కాల అంజిబాబు, విల్ల వీరాస్వామి నాయుడు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, నిమ్మకాయల విషు, దంగేటి శ్రీను, కుంచె శ్రీను, వాసంశెట్టి అమ్మాజీ, బొక్కా రుక్మిణి, సత్తి నూకరాజు, బూరుగు కళ్యాణ్, నీతి పూడి వంశీ, రెడ్డి శ్రీను, సరిపెల్ల శ్రీను రాజు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, బొక్కా సత్యనారాయణ, తొత్తరమూడి జ్యోతి బాబు, నాగరాజు, గడ్డం శ్రీనివాసరావు, సానబోయిన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.







# వెలుగు టీచర్స్ ఫెడరేషన్‌తో పేరాబత్తుల ఆత్మీయ సమావేశం

కాకినాడ (చైతన్యరథం): కాకినాడలోని ఉభయగోదావరి జిల్లాల ఎన్డీఏ కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కార్యాలయంలో ఆదివారం వెలుగు టీచర్స్ ఫెడరేషన్‌తో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్డీఏ కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తమ సమస్యలను రాజశేఖరంకి విన్నవించారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ ం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇదిలావుండగా వెలుగు టీచర్స్ ఫెడరేషన్ సంఘం పేరాబత్తుల రాజశేఖర్‌కి మద్దతు తెలిపాయి.



# చంద్రబాబు కృషి, మోదీ సహకారంతోనే రాష్ట్రానికి నిధులు

**◆చీఫ్ విప్ జీవీ జీవీ ఆంజనేయులు స్పష్టీకరణ**

**◆కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై హర్షం**



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, రాష్ట్రం పట్ల ప్రధాని మోదీ ప్రత్యేక ఆదరణ బడ్జెట్ కేటాయింపుల రూపంలో మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న అపారమైన నమ్మకం, అందించిన అఖండ విజయం కేంద్ర నుంచి నిధుల రూపంలో వరదగా తిరిగి వస్తోందన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన బడ్జెట్‌లో, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్రం పేరు పెట్టి మరీ ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు గతేడాది ఇచ్చిన రూ. 5,512 కోట్ల కంటే రూ.424 కోట్లు అదనంగా రూ.5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారన్న జీవీ.. తద్వారా రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆయన ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే సమయంలో విశాఖకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్యాకేజీని అమల్లోకి తేవడం రాష్ట్రంలో, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఇటీవల ప్రకటించిన రూ.11,917 కోట్లు ప్యాకేజీని నిజం చేస్తూ పాత బడ్జెట్‌లో కేటాయింపుల్ని 620 కోట్ల నుంచి 8వేల 622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో 3,295 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు, పీఎం మోదీ సంకల్పం కారణంగానే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించిన జల్‌జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవలే అందుకు సంబంధించి రాష్ట్రం తరపున రూ.70వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చిన నేపథ్యంలో సింహ భాగం మేలు జరిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ఎంపీలు ముందు నుంచి రంగాలు, శాఖల వారీగా శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేయడం కారణంగా గత బడ్జెట్ కేటాయింపులు, ప్రకటల్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ఆర్థికమంత్రి చెప్పడం కూడా రాష్ట్రానికి మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఇవి కాకుండా మౌలిక సదుపాయల కల్పనకు కేంద్రం ప్రకటించిన రూ.1.5లక్షల కోట్ల ప్యాకేజీలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

# కొండ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**◆విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె స్పష్టీకరణ**

**◆5వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్‌లోని పెదబావి సెంటర్ సమీపంలో కొండ ప్రాంతంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. కొండ ప్రాంతంలో రోడ్లు, రెయిలింగ్, మెట్లు నిర్మాణం చేయాలని స్థానికులు ఎమ్మెల్యే రామమోహన్‌ను కోరారు. అనంతరం అక్కడ ఉన్న హెూరేబు మినిస్ట్రీస్ చర్చిని సందర్శించి ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కొండ ప్రాంతాల్లో చాలావరకు రోడ్లు, మెట్లు, ర్యాంపులు నిర్మాణంతో పాటుగా మంచినీటి సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. కొండ ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కరించడానికి నాలుగు వాటర్ ట్యాంక్‌లను నూతనంగా తమ ప్రభుత్వం నిర్మాణం చేయనుందని అన్నారు. కొండ ప్రాంతాల్లో తాగునీటి సమస్య రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలన్నింటిని ప్రత్యేక ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో కొండ ప్రాంతాల్లోని సమస్యలను పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే గద్దె విమర్శించారు. ఈ డివిజన్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి 2014-19 సంవత్సరాల టీడీపీ హయాంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేశామని, 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఇక్కడ వాటర్ ట్యాంక్ నిర్మించకుండా అడ్డుకుని పనులు నిలిపివేసిందని అన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు నందిపాటి దేవానంద్, పాస్టర్ వేముల విజయ్‌ప్రసాద్, నాగూరి సురేష్‌బాబు, గద్దె రమేష్, తలారి విజయ్ , దారా గోవిందు, ఇశ్రాయేలు, కే.మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు గిత్తలు రాజసం, పౌరుషానికి పెట్టింది పేరు

**◆ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్పష్టీకరణ**

చిలకలూరిపేట (చైతన్యరథం): నిత్యం వ్యవసాయ పనులతో తీరిక లేకుండా గడిపే రైతులు, రైతు కూలీలు గ్రామాల్లో జరిగే కొన్ని ప్రత్యేక కార్యక్రమాల్లోనే తమ కుటుంబాలు, బంధు మిత్రులతో సంతోషంగా గడుపుతారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం నాదెండ్ల మండల కేంద్రంలో జాతీయస్థాయి ఒంగోలు ఎడ్ల పందేలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వాటిని ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎడ్లు, కోళ్ల పెంపకం, పందేలు మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమన్న ఆయన, పందెపు ఎడ్ల పెంపకం చాలా ఖర్చుతో కూడుకున్నదన్నారు.



ఖర్చును లెక్కచేయకుండా ఎడ్ల యజమానులు పేరు ప్రతిష్ఠల కోసం వాటిని కంటికి రెప్పలా సాకుతారని పుల్లారావు చెప్పారు. ఒంగోలు గిత్తలు రాజసం, పౌరుషాలకు పెట్టింది పేరన్నారు. పశువులు రైతులకు నిజమైన నేస్తాలని, వాటి ఆలనాపాలనలోనే రైతులు తమ సంతోషం వెతుక్కుంటారన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల పందేల నిర్వాహకుల్ని, ఎడ్ల యజమానుల్ని పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి సదా శివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు, హరిబాబు, నన్నపనేని హరీష్, గ్రామానికి చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి

**◆గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టీకరణ**

గన్నవరం (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరితో కలసి పాల్గొన్నారు. తొలుత నున్న టీచర్స్ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోలవరం కాలువ సమీపంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజలు, భక్తులు హాజరయ్యారు.

# గౌడ కులానికి చంద్రబాబు బాసట

**◆గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ స్పష్టీకరణ**

గుంటూరు (చైతన్యరథం): కనుమరుగైపోతున్న గౌడ కులాన్ని చంద్రబాబు లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీతో కాపాడారని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో జీవో..నెం.13తో కల్లు గీత కులస్తుల అభివృద్ధికి తోడ్పడ్డారని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా బిసి నాయకులు ఎన్టీఆర్, జ్యోతిరావు పూలె విగ్రహాలకు పూలమాలలు వేసి పూలాభిషేకం చేసారు.

అనంతరం గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కులస్తులకు యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు,



కూటమి ప్రభుత్వం జీవో నెం. 13 ద్వారా గీత కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం వాటా కింద 335 మద్యం దుకాణాలను కేటాయించడం హర్షణీయమన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం "గీసేవానికే చెట్టు" పథకాన్ని తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం "దోచుకునే వారిదే పాలసీ"ని అనుసరించిందని విమర్శించారు.

గీత కులాల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా వారికి మద్యం షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటూ... రాష్ట్రంలోని గౌడ్, యాత, ఈడిగ, గౌడ , గామల్ల, కలాలీ, గౌండ్ల, శ్రీశయన, శెగిడి, శెట్టిబలిజ కులాలకు మొత్తం 335 మద్యం దుకాణాలను (10 శాతం) కేటాయించింది కూటమి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో బట్రాజు సాధికార రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నంజనేయ రాజు, బీసీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, గుంటూరు జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్సులు వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆరాధ్యుల వెంకటరమణ, గుంటూరు తూర్పు నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు మారసు మురళికృష్ణ యాదవ్, తెనాలి నియోజకవర్గం బీసీ విభాగం అధ్యక్షులు గిరి గణేష్, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి గౌడుగు శంకర్, జిల్లా బీసీ విభాగం మీడియా కోర్డినేటర్ లు ఈగ వీరయ్య, సురే శ్రీనివాసరావు, దుడికి సాంబయ్య, గుంటూరు జిల్లా విశ్వబ్రాహ్మణ కన్వీనర్ నాగేశ్వరావు, గుంటూరు జిల్లా గౌడ కన్వీనర్ బత్తిన శంకర్ తదితర బీసీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ భేష్

**◆ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ప్రశంస**

విజయవాడ (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా బాగుందని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ప్రశంసించారు. తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ.. బడ్జెట్ లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను మినహాయించడం, మధ్యతరగతి కుటుంబీకులకు, చిరు వ్యాపారస్థులకు చేయూతనిచ్చే అంశమన్నారు. ఇంత పెద్ద అంశాన్ని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టడంపట్ల ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం తరపున తాము కూడా స్వాగతిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. బడ్జెట్ ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి మేలు జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 42వ డివిజన్ అధ్యక్షుడు శివాజీ, 43వ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు, వాణిజ్య విభాగం రాష్ట్ర సెక్రటరి ప్రసన్నలక్ష్మి, ఆర్యవైశ్య నాయకులు వివికె నరసింహారావు, జాలాది వెంకటేశ్వరరావు, సీఎల్‌కె అరుణ్, సతీష్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకాశం జిల్లా అవతరణ వేడుకలు

## ◆రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



ఒంగోలు, (చైతన్యరథం) : ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం ఒంగోలు ప్రకాశం భవనంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ ఆవరణలోని ప్రకాశం పంతులు విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, బిఎన్ విజయ్ కుమార్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా సువిశాల తీరప్రాంతాన్ని, సందర్శనీయ ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటులో రొడ్డ నారప రెడ్డి, అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను, వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన వారిని సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# ధార్మిక పర్యాటక కేంద్రంగా గంగపట్నం

## ◆చాముండేశ్వరి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## ◆భక్తులకు సౌకర్యాలు కల్పించండి

## ◆ అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా వర్ధిల్లాలి

గంగపట్నం, (చైతన్యరథం) :శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గంగపట్నం విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుభంతో ఘన స్వాగతం పలికారు. చామందేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శక్తిశ్వరూపిణి అమ్మవారిని సేవించడం వల్ల మానసిక వ్యాధులు, గ్రహదోషాలు, రోగాలు తొలగిపోతాయన్నారు. గంగపట్నాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. శక్తిస్వరూపిణిగా ప్రసిద్ధి చెందిన చామండేశ్వరి అమ్మవారి ఆలయంలో మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి మహా కుంభాభిషేకం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్ర నాయుడు, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, బొద్దుకూరు సుధీర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరింత అభివృద్ధి చేస్తాం

## ◆రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1 , 2 డివిజన్‌లలో 20.65 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు ముస్లింల ఖబ్రస్తాన్ పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిశంకుస్థాపన చేశారు. వైసిపి పాలకులు ముస్లింల ఖబ్రస్తాన్ పనులను తనపై కోపంతో మధ్యలో నిలిపివేశారన్నారు. తిరిగి ఆదివారం ఆ పనులకు శంకుస్థాపన చేసి పునః ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఖబ్రస్తాన్ పూర్తికావడానికి కావలసిన మరికొంత నిధులను కూడా అతి త్వరలో ఏర్పాటు చేసి పూర్తి చేస్తామన్నారు.రూరల్ నియోజకవర్గంలో పెద్ద వార్డు 1వ డివిజన్ అని ఈ వార్డు పై ప్రత్యేక దృష్టి సారించి, మరికొంత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హామీ ఇచ్చారు. పేద, నిరుపేద, సామాన్య , మధ్యతరగతి కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో ప్రజా సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులతో కంపెనీలు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఈ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రానున్నాయన్నారు.పై కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జులు కుడుముల చిరంజీవి, సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు జావీద్, రాచూరు జానకి రామయ్య, గంగి జయరామి రెడ్డి, ఓటూరు సురేంద్ర యాదవ్, చెవికల సుబ్బరామయ్య, యనమల శేషు, రాచూరు జనార్దన్, శ్రీనివాసులు రెడ్డి, మేకల హరి, అజయ్, హుస్సేన్, బాబు, రాజేష్, షరీఫ్, సర్దార్, గంగాధర్, గౌరి, శశి, గయాజ్, ప్రసాద్, నరసింహ నాయుడు, ప్రసాద్ నాయుడు, తంబి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మని, రిజ్వాన్, తిరుమల, ఖాజా, అజీజ్ ఉల్లా, ఫిరోజ్ ,రాజు , వెంకటసుబయ్య , షమీ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ వాళ్లకు కళ్ళు పోయాయి

## ◆నిజాలను చూడలే

## ◆ఎన్విరాన్మెంట్స్ మేనేజ్మెంట్

## ◆కార్పొరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి

కోవూరు, రూరల్, (చైతన్యరథం) : చంద్రబాబు నాయుడు లోకేష్ సిబ్బందితో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లి లక్షల్లో పెట్టుబడులు తీసుకొస్తే వైసీపీ నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని కళ్ళు ఉంటే ఒకసారి ఆన్లైన్లో చెక్ చేసుకోవాలని పోలంరెడ్డి సురేష్ చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల చేతకానితనం వల్ల విద్యా దీవెన.. వసతి దీవెన మొండి బకాయిలుపేరుకుపోయాయన్నారు. వాటిని క్లియర్ చేయటానికి తమ నాయకుడు చంద్రబాబు శాయశక్తుల ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలకి ఆకర్షితులై నెల్లూరు జిల్లాలో కార్పొరేటర్లు వార్డు మెంబర్లు తమ పార్టీలో చేరుతుంటే వైసీపీ జీర్ణించుకోలేక పోతోందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి కోవూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా. కోవూరులో ఇసుక దందా అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు



### కాలుష్య రహిత రాష్ట్రాన్ని సాధిస్తా

కనీసం పుట్టినరోజు వేడుకలు కూడా చేసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నాయకుడు లోకేష్‌ను ప్రజలు అభినందిస్తున్నారని ఇది చూసి ఓర్వలేక జగన్, ఆయన పార్టీ మూకలు విమర్శలకు దిగుతున్నాయని పేర్కొంది. రాష్ట్రంలోని వైసీపీ పార్టీ ముఖ్య నాయకులకు కళ్ళు ఉన్నాయా, పోయాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు లోకేష్ సిబ్బందితో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లి లక్షల్లో పెట్టుబడులు తీసుకొస్తే వైసీపీ నాయకులు అర్ధంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు. కళ్ళు ఉంటే ఒకసారి ఆన్లైన్లో చెక్ చేసుకోండని సూచిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల.. చేతకానితనం వల్ల విద్యా దీవెన.. వసతి దీవెన మొండి బకాయిలు ఉన్నాయని వాటిని క్లియర్ చేయటానికి తమ నాయకుడు చంద్రబాబు శాయశక్తుల ప్రయత్నిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలకి ఆకర్షితులై నెల్లూరు జిల్లాలో కార్పొరేటర్లు..వార్డు మెంబర్లు తమ పార్టీలో చేరుతుంటే వైసీపీ జీర్ణించుకోలేక పోతోందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి కోవూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోవూరులో ఇసుక దందా అని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాలుష్యం లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే తమ ఆశయం కనీసం పుట్టినరోజు వేడుకలు కూడా చేసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానన్నారు.



# ఇంటింటికీ ఎమ్మెల్యే కురుగొండ్ల

## ◆క్రీడాకారులకు బహుమతులు

వెంకటగిరి, రూరల్, (చైతన్యరథం) : వెంకటగిరి పట్టణంలోని విశ్వోదయ కళాశాల మైదానంలో వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రమణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ లెవెల్ మహిళా కబడ్డీ ముగింపు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావ, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని విజేతలకు బహుమతుల్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు , వెంకటగిరి పట్టణ అధ్యక్షులు రామదాసు గంగాధరం అడ్వకేట్ రాజారాం, పట్టణ ముఖ్యనాయకులు, పోలీస్ సిబ్బంది, అధికారులు, అనధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత మాలేపాటి పర్యటన

కోవూరు, రూరల్, (చైతన్యరథం) :దగదర్తి మండలం, దుండిగం గ్రామంలోని అరుంధతివాడలో ఈరోజు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్కడి వారికి గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, పైపులు రవీంద్ర నాయుడు తన సొంత నిధులతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితోపాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ, పార్టీ నాయకులు రేవంత్, శివ, రమణమ్మ, పెంచలమ్మ తదితరులు ఉన్నారు.










# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

- ◆వీ రన్ ఫర్ అనంతపురం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, శాప్ చైర్మన్ రవినాయుడు పిలుపు
- ◆రాష్ట్రంలో అనంతపురం యువత ఆదర్శంగా నిలవాలి
- ◆గంజాయి రహిత రాష్ట్రాన్ని నెలకొల్పాలి:ఎమ్మెల్యే దగ్గుపాటి
- ◆డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదం:శాప్ చైర్మన్

అనంతపురం (చైతన్యరథం): యువత జీవితాన్ని చిత్తుచేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని సమష్టి కృషితో తరిమికొట్టాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం అనంతసురంలో వీ వైబ్, ఈగల్, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిర్వహించిన "వీ రన్ ఫర్ అనంతపురం" 10కె, 5కె రన్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి వెంకటప్రసాద్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పి.సి.వరుణ్, రిటైర్డ్ ఏఎస్పీ మల్లికార్జునవర్మ, వీ వైబ్ ఫౌండర్ రాగవీణ పాల్గొన్నారు. తొలుత వారంతా కలిసి సే నో టు డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాష్ట్ర విద్యారంగంలోనే మేటిగా నిలుస్తుందని, అనంతపురం యువత కూడా వివిధ రంగాల్లో ఉత్తమంగా రాణిస్తున్నారన్నారు. కానీ డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల సంస్కృతి జిల్లాలో విషాన్ని చిమ్ముతున్నదని, మత్తుకు బానిసై యువత తమ జీవితాలను చిత్తు చేసుకుంటున్నారన్నారు. మన కుటుంబాలు బాగుండాలన్నా, తర్వాత తరాలు బాగుండాలన్నా డ్రగ్స్ మహమ్మారిని మూకుమ్మడిగా తరిమికొట్టాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ నియంత్రణకు వీ వైబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే అన్నారు.

**యువత పోరాడితేనే డ్రగ్స్ కట్టడి సాధ్యం: శాప్ చైర్మన్ రవినాయుడు**

అనంతపురం జిల్లా పోరాటాలకు పురిటిగడ్డని, అనంతపురం యువత, విద్యార్థులతో కలిసి విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానని శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు. అనంతపురం జిల్లాలో డ్రగ్స్, గంజాయి కట్టడికి యువత పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, యువత పోరాడితేనే డ్రగ్స్ కట్టడి సాధ్యమవుతుందని వెల్లడించారు. మత్తు పదార్థాల కట్టడిలో అనంతపురం యువత రాష్ట్రంలోనే అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదపడతాయని, క్రీడలతోనే యువత భవితకు బంగారుబాట పడుతుందన్నారు. ముఖ్యంగా క్రీడల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని వివరించారు. యువత మత్తుపదార్థాలను విడిచిపెట్టి క్రీడలవైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, క్రీడాప్రోత్సాహకాలను సైతం భారీగా పెంచి దేశంలోనే ప్రత్యేకంగా నిలిచిందన్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వెలువడుతుందని, వచ్చే జూన్, జూలై నాటికి అర్హత సాధించినవారంతా టీచర్లుగా నియామకం జరుగుతుందన్నారు. విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ ప్రలోభాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని శాప్ ఛైర్మన్ సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్న వీ వైబ్ ఫౌండర్ రాగవీణ, నిర్వాహకుల సేవలు అభినందనీయమన్నారు.



**గంజాయి కట్టడికి అహుడా కృషి..**

అనంతపురం జిల్లాలో మత్తుపదార్థాల కట్టడికి వీ వైబ్ చేస్తున్న కృషి హర్షణీయమని అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పి.సి.వరుణ్ పేర్కొన్నారు. అహుడా ఆధ్వర్యంలోనూ జిల్లాలో గంజాయి కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అహుడా ఛైర్మన్‌గా తనవంతు సాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం రిటైర్డ్ ఏఎస్పీ మల్లిఖార్జునవర్మ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడినప్పుడే మన జీవితాలు, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నా మత్తుపదార్థాలను విడిచిపెట్టి క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు వారంతా కలిసి జెండా ఊపి 10కె, 5కె రన్‌ను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పురుషుల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన షేక్ అబ్బాస్ అలీ, అనిల్, రమేష్ చంద్రలకు బహుమతులు ప్రదానం చేశారు. మహిళా విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఉమా, స్వప్న, సమరిన్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, అహుడా ఛైర్మన్ వరుణ్‌లను వీవైబ్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ ఉదయ్‌భాస్కర్, జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మన్ ఓబులేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరాడంబరతను చాటుకున్న నాయకులు

అనంతపురం (చైతన్యరథం): అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, అనంతపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పి.సి వరుణ్ కలిసి అనంతపురంలోని కలెక్టరేట్ వద్ద మెయిన్‌రోడ్డుపై నడుచుకుంటూ సాధారణమైన చిన్న టీ కొట్టుకు వెళ్లి టీ తాగి నిరాడంబరతను చాటుకున్నారు. అలాగే స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రాజకీయం అంటే పదవులు కాదు ప్రజల కోసం ప్రజల మధ్యలో బతకడమేననే విధంగా ప్రతిబింబించిన వీరి నిరాడంబరతను చూసి స్థానికులు, షాపుల నిర్వాహకులు అభినందనలు వ్యక్తం చేశారు.





డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్, కబడ్డీ కోర్ట్, షటిల్ కోర్ట్, బ్యాట్మెంటన్ కోర్ట్, స్కేటింగ్ ట్రాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు

అనంతపురం (చైతన్యరథం): నగరంలోని 40వ డివిజన్‌కు చెందిన మైనార్టీలు ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు జకీవుల్లా, రాయల్ మధు ఆధ్వర్యంలో భారీగా టీడీపీలో చేరారు. రియాజ్, మాబు ఖాన్ ఆయూబ్ ఖాన్‌తో పాటు 400 మంది పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసే పార్టీలోకి వచ్చామని తెలిపారు. ఆయన మైనార్టీలకిస్తున్న గౌరవం తమను ఆకర్షించిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ముస్లిం, మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉండేది టీడీపీనే అని అన్నారు. అర్బన్‌లో యువత మొత్తం టీడీపీ వైపు చూస్తోందన్నారు. ముఖ్యంగా మైనార్టీ యువత నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. ప్రతి నెల రెండు మసీదులు సందర్శించేలా ఇక నుంచి కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. మసీదుల్లో ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మైనార్టీలకు ఎప్పటికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టిడిపి మైనార్టీ రాష్ట్ర నేత జకీవుల్లా మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున మైనార్టీలు పార్టీలో చేరడం సంతోషంగా ఉంది.. వెంకట శివుడు యాదవ్ అన్నారు. యువగళం పాదయాత్రలోనే మైనార్టీల సమస్యలు తెలుసుకున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చాక మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తున్నామని వెంకట శివుడు యాదవ్ తెలిపారు.



# నేడు లోక్‌సభకు వక్ఫ్ సవరణ బిల్లు నివేదిక



న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు 2024 నివేదికను జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ సోమవారం లోక్‌సభలో సమర్పించనున్నారు. దీంతోపాటు రాజ్యసభలో కూడా ప్రవేశపెట్టనున్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ జనవరి 31 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదికను సోమవారం ఉభయ సభలలో సమర్పించనున్నారు. జేపీసీ నివేదిక 16 ఓట్ల మెజారిటీతో ఆమోదించారు. అనుకూలంగా 16 ఓట్లు, వ్యతిరేకంగా 11 ఓట్లు వచ్చాయి. వక్ఫ్ సవరణ బిల్లుపై 2024 ఆగస్టు 8న జేపీసీని ఏర్పాటు చేశారు. జేపీసీ సభ్యులు వక్ఫ్ (సవరణ) బిల్లుపై దాదాపు 17 నెలల పాటు చర్చించారు.

జనవరి 29న, 655 పేజీల జేపీసీ నివేదికను మెజారిటీ సభ్యులు ఆమోదించారు. ఇందులో బీజేపీ సభ్యులు ఇచ్చిన సూచనలు కూడా ఉన్నాయి. ప్రతిపక్షాలు సూచించిన సవరణలు తిరస్కరించారు. అంతకుముందు జేపీసీ సమావేశంలో ముసాయిదా బిల్లు, సవరణలను మెజారిటీ సభ్యులు ఆమోదించారు. జేపీసీ సభ్యుల మధ్య ఓటింగ్ జరిగింది. సవరించిన బిల్లుకు అనుకూలంగా 16 ఓట్లు, వ్యతిరేకంగా 11 ఓట్లు వచ్చాయి. అదే సమయంలో కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు ఈ ముసాయిదాతో తమ విభేదాలను వ్యక్తం చేసి, దీనిని రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. తుది నివేదికను అధ్యయనం చేయడానికి చాలా తక్కువ సమయం ఇచ్చారని పలువురు అన్నారు.

గత సంవత్సరం వర్షాకాల సమావేశాల్లో కూడా వక్ఫ్ (సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఆ క్రమంలో వక్ఫ్ (సవరణ) బిల్లుపై తీవ్ర గందరగోళం చెలరేగింది. దీంతో దానిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఇప్పుడు దానిని తదుపరి సమావేశంలో ఉభయసభల్లో ప్రవేశపెట్టనున్నారు. జేపీసీ ఛైర్మన్ జగదంబికా పాల్ ఈ నివేదికను లోక్‌సభలో సమర్పిస్తారు. అదే సమయంలో జేపీసీ నివేదికను సోమవారం రాజ్యసభలో కూడా సమర్పించనున్నారు. అంతకుముందు ఈ నివేదికను జనవరి 30న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించారు.

# హర్యానాలో కాల్వలోకి దూసుకెళ్లిన జీపు

## ◆ తొమ్మిది మంది దుర్మరణం

చండీగఢ్: హర్యానాలోని ఫతేహాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెండ్లి వేడుక ముగించుకుని తిరిగి వస్తుండగా ఓ జీపు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో 9 మంది మరణించారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. 14 మందితో కూడిన బృందం పంజాబ్‌లోని ఫజిల్కాలో జరిగిన వివాహానికి హాజరై క్రూజర్‌లో తమ స్వస్థలాలకు తిరుగుపయనమయ్యారు. ఈక్రమంలో ఫతేహాబాద్‌లోని భాఖడా కాలువ దాటుతుండగా అదుపుతప్పిన జీపు బ్రిడ్జిపై నుంచి నీళ్లలో పడిపోయింది. దీంతో 9 మంది మంది చనిపోయారు. మరో ముగ్గురు గల్లంతవగా, ఇద్దరు సజీవంగా ఉన్నారని జిల్లా సబ్‌కలెక్టర్ జగదీశ్ చంద్ర చెప్పారు.



గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారని తెలిపారు. మృతుల్లో ఏడాదిన్నర చిన్నారితోపాటు పదేళ్ల బాలిక, ఓ మహిళ ఉన్నారని వెల్లడించారు. కాలువలో నీటి ప్రవాహం తక్కువైతే గాలింపు సులభమవుతుందని, దీనికోసం నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించామన్నారు.

# అయోధ్యలో దళిత మహిళపై హత్యాచారం

## ◆ విలపించిన ఎస్పీ ఎంపీ అవధేష్ ప్రసాద్



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య జిల్లాలో దళిత మహిళపై హత్యాచారం జరిగింది. కాళ్లు విరిచి, కంటి గుడ్లు పెకలించిన 22 ఏళ్ల మహిళ నగ్న మృతదేహాన్ని కాలువలో శనివారం గుర్తించారు. ఆ ప్రాంతానికి చెందిన ఫైజాబాద్ ఎస్పీ ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ దారుణంపై స్పందించారు. దీంతో ఆదివారం ప్రెస్‌మీట్‌లో ఆయన తీవ్రంగా విలపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగకపోతే లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని అన్నారు. 'నన్ను ఢిల్లీకి వెళ్లనివ్వండి. ప్రధాని మోదీ ముందు ఈ విషయాన్ని లోక్‌సభలో లేవనెత్తుతా. న్యాయం జరగకపోతే లోక్‌సభ సభ్యత్వానికి నేను రాజీనామా చేస్తా. కూతుళ్లను రక్షించడంలో మనం విఫలమవుతున్నాం. చరిత్ర మనల్ని ఎలా భావిస్తుంది? మన కూతురికి ఇది ఎలా జరిగింది?. మర్యాద పురుషోత్తమ రామా.. తల్లి సీత, మీరు ఎక్కడ ఉన్నారు?' అంటూ బోరున విలపించారు. దీంతో ఎంపీ అవధేష్ ప్రసాద్ పక్కనే ఉన్న నేతలు ఆయనను ఒదార్చేందుకు ప్రయత్నించారు.

కాగా, అయోధ్య జిల్లాకు చెందిన 22 ఏళ్ల దళిత మహిళ జనవరి 30న రాత్రి వేళ భజన కార్యక్రమానికి వెళ్లిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. కాళు విరిచి, కంటి గుడ్లు పీకి, తాళ్లతో కట్టేసిన నగ్న మృతదేహాన్ని శనివారం కాలువలో గుర్తించినట్లు తెలిపారు. ఆ మహిళపై అత్యాచారానికి పాల్పడి దారుణంగా హింసించి చంపినట్లు అనుమానం వ్యక్తం చేశారు.


మరోవైపు పోలీసులు ఆ మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రిపోర్ట్ వచ్చిన తర్వాత ఏం జరిగిందీ నిర్ధారిస్తామని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# 15న పార్లమెంట్‌లో రామాయణం చిత్ర ప్రదర్శన

న్యూఢిల్లీ: పార్లమెంట్ అరుదైన సందర్భానికి వేదిక కానుంది. ఈ నెల 15న 'రామాయణం: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామ' సినిమాను పార్లమెంటులో ప్రదర్శించనున్నారు. గీక్ పిక్చర్స్ ఇండియా ఈ విషయాన్ని వెల్లడించింది.

'రామాయణం: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామ చిత్రాన్ని ఫిబ్రవరి 15న పార్లమెంటులో ప్రదర్శించనున్నాం. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంటు సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు సైతం దీనికి హాజరుకానున్నారు. ఇది మాకు ఎంతో స్ఫూర్తినిస్తుంది' అని గీక్ పిక్చర్స్ ఇండియా సహ వ్యవస్థాపకులు అర్జున్ అగర్వాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

1993లో 'రామాయణం: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామ యానిమేటెడ్ చిత్రాన్ని రూపొందించారు. 24వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో దీనిని ప్రదర్శించారు. అయితే కొన్ని కారణాల వల్ల అప్పుడు థియేటర్లలో ప్రదర్శించలేకపోయారు. 2000 సంవత్సరంలో టీవీలో దీనిని ప్రసారం చేయగా ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో దీని 4కే వెర్షన్‌ను సిద్ధం చేసి జనవరి 10న రిలీజ్ చేశారు. గీక్ పిక్చర్స్‌ండియా, ఏఏ ఫిల్మ్స్ సంయుక్తంగా దీన్ని నిర్మించాయి. రామ్‌మోహన్, యుగో సాకో దర్శకత్వం వహించిన ఈ యానిమేటెడ్ చిత్రానికి విజయేంద్రప్రసాద్ రైటర్.



# ఇది అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్

## ◆ ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదేనని మధ్యతరగతి ప్రజలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం ఎప్పుడూ లభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో తాజా బడ్జెట్‌ను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆప్‌తో ఢిల్లీకి ఆపదగా పేర్కొంటూ.. 'ఆప్-ద ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని విమర్శించారు.

"నెహ్రూ కాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంటే.. అందులో పావువంతు పన్నుకే వెళ్లేది. ఒకవేళ నేడు ఇందిరాగాంధీ పాలన ఉంటే. అదే జీతానికి రూ.10 లక్షలు పన్ను చెల్లించాల్సి వచ్చేది. 12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో కూడా ఆ మొత్తానికి రూ.2.60 లక్షలు ట్యాక్స్‌గా పోయేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. పేదలు, రైతులు, యువత, మహిళల సాధికారతకు మోదీ ఇచ్చిన గ్యారంటీలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందన్నారు.

ఆప్ నేతలు పార్టీని వీడుతున్నారని, ప్రజల్లో పార్టీపై ఎంత ఆగ్రహం ఉందో వారు గ్రహించారని పేర్కొన్నారు. ఈసారి దేశ రాజధానిలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీపై కేజ్రీవాల్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తాము మురికివాడలను కూల్చేయబోమని, పథకాలను నిలిపివేయబోమని తెలిపారు. ఈనెల 8న కాషాయ పార్టీ విజయం సాధిస్తుందని, వచ్చే నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలకు రూ.2500 పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.



## నాసిక్-గుజరాత్ హైవేపై రోడ్డు ప్రమాదం

# ఏడుగురు మృతి, 15 మందికి గాయాలు

ముంబై: మహారాష్ట్రలోని నాసిక్-గుజరాత్ హైవేపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరో 15 మంది గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఓ లగ్జరీ బస్సు అనుకోకుండా 200 అడుగుల లోతైన గుంతలో పడిపోయింది. దీంతో బస్సులో ప్రయాణించిన వారిలో ఏడుగురు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.

నాసిక్‌లోని సపుతర ఘాట్ ప్రాంతం నుంచి సూరత్ వైపు వెళ్ళే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. బస్సు అనుకోకుండా నియంత్రణ కోల్పోయి 200 అడుగుల లోతు గుంతలో పడిపోయింది. ఈ బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఎక్కువ మంది మధ్యప్రదేశ్‌కు చెందినవారుగా తెలుస్తోంది. వారు నాసిక్‌లోని తీర్థయాత్ర ప్రాంతాలను సందర్శించడానికి వెళ్లారని సమాచారం. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

గాయపడిన ప్రయాణికులను పోలీసులు సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన స్థలంలో అధికారులు వేగంగా స్పందించారు. వారి యాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

# ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు


ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

# దేశాల మధ్య సుంకాల వార్!

◆కెనడా, మెక్సికో ప్రతీకార చర్యలు
◆అమెరికా సంగతి డబ్ల్యూటీవోలో తేలుస్తాం:చైనా



అగ్రరాజ్యం అమెరికాకు.. కెనడా, మెక్సికో దేశాలతో సుంకాల యుద్ధం మొదలైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకాలు విధించారు. ఈ సుంకాలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయంపై కెనడా, మెక్సికో దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తునట్లు ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో కూడా అలాంటి ఆదేశాలే జారీ చేసింది.

155 బిలియన్ కెనడియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నామని, ట్రంప్ చర్యలకు ఇది ప్రతిస్పందన అని జస్టిన్ ట్రూడో వ్యాఖ్యానించారు. 30 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై విధించే సుంకం ఈ మంగళవారం నుంచే అమల్లోకి వస్తుందని, మిగిలిన టారిఫ్‌లు 21 రోజుల తర్వాత అమలవుతాయని చెప్పారు. అమెరికాను స్వర్ణయుగంలా మార్చాలని ట్రంప్ అనుకుంటే తమతో భాగస్వామ్యాన్ని కోరుకోవాలని, అదే వారికి మంచిదని పేర్కొన్నారు.

మెక్సికో కూడా కెనడా బాటలోనే నడుస్తోందని, తాము కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తామని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా గ్రూపులతో మెక్సికో ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయంటూ అమెరికా చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. తమ ప్రభుత్వం 4 నెలల్లో 20 మిలియన్ డోస్ ఫెంటనిల్ సహా 40 టన్నులకు పైగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుందని, దాదాపు పదివేల మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. మెక్సికో ఎల్లప్పుడూ పొరుగు దేశాలతో సహకారం కోరుకుంటుందే తప్ప ఘర్షణను కాదని అన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకుంటే అందుకు కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అధిక సుంకాలు విధిస్తే సమస్యలు పరిష్కారం కావని క్లాడియా వ్యాఖ్యానించారు. మెక్సికన్ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా ప్లాన్-బీని అమలు చేయాలని ఆర్థిక కార్యదర్శిని ఆదేశిస్తున్నానని షేన్‌బామ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.

మరోవైపు చైనాపై కూడా సుంకాలు విధించాలన్న ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. ప్రపంచ వాణిజ్య సంస్థలో అమెరికా నిర్ణయాన్ని సవాలు చేస్తామని ప్రకటించింది. కెనడా, మెక్సికోపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ శనివారం తీసుకున్న నిర్ణయాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

### అమెరికా సంగతి డబ్ల్యూటీవోలో తేలుస్తాం

#### సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆగ్రహం

చైనాపై సుంకాలు విధించాలన్న అమెరికా అధ్యక్షుడి ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో వాషింగ్టన్ నిర్ణయాన్ని సవాలు చేస్తామని ఆ శాఖ ఆదివారం ప్రకటించింది. కెనడా, మెక్సికోపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ శనివారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి.

దీనిపై చైనా స్పందిస్తూ అమెరికా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. "అమెరికా తప్పుడు పద్ధతులు అనుసరిస్తోంది. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్యలతో అమెరికా సమస్యలు తీరకపోగా.. సాధారణ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య సహకారాలు దెబ్బతింటాయి. ఈ విషయాన్ని సహేతుక దృష్టితో వాషింగ్టన్ చూడాలి. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారి బెదిరించకుండా.. తన దేశంలో ఫెంటనిల్ వంటి సమస్యలను సొంతగా పరిష్కరించుకోవాలి. తప్పుడు పద్ధతులను సరిచేసుకోవాలని అమెరికాను కోరుతున్నాం" అని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో కోరింది.

అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రధాన ప్రచారాస్త్రాల్లో ఫెంటనిల్ అంశం ఒకటి. ఈ డ్రగ్‌ను తమ దేశంలోకి డంప్ చేస్తోందన్న ఒక్క కారణంతోనే చైనాపై 25శాతం అదనపు టారిఫ్‌ను విధిస్తానని నాడే ఆయన హెచ్చరించారు. కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే ఈ నొప్పి నివారిణి.. హెరాయిన్ కంటే 50 రెట్లు శక్తిమంతమైందని నిపుణులు చెబుతున్నారు. రెండు మిల్లీ గ్రాముల డోసు కూడా ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారు తప్పుడు చీటీలతో ఔషధ దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. దీనిని ఇతర మాదక ద్రవ్యాలతో కలిపి కూడా వాడుతున్నట్లు తెలుస్తోంది. 2022 సంవత్సరంలో ఫెంటనిల్ అధిక డోస్ కారణంగా 1,07,941 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సీడీసీ పేర్కొంది. అంటే సగటున రోజుకు 295 మంది దీని కారణంగా చనిపోతున్నారు. 2023లో ఈ సంఖ్య 1,10,640 ఉండొచ్చని అంచనా వేస్తోంది. 2019లో కొందరు అమెరికా అధికారులు ఈ డ్రగ్‌ను సామూహిక విధ్వంసక ఆయుధంగా వర్గీకరించాలని కోరినట్లు న్యూయార్క్ పోస్టు కొన్ని నెలల కిందట ప్రచురించిన కథనంలో పేర్కొంది.

## విమాన ప్రమాదంపై అమెరికా మల్లగుల్లాలు



అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో చోటు చేసుకొన్న ఘోర వైమానిక ప్రమాదంపై దర్యాప్తులో కొన్ని కఠిన ప్రశ్నలు పుట్టుకొచ్చాయి. ఇప్పటి వరకు ప్రాథమికంగా సేకరించిన ఫ్లైట్ రికార్డర్ డేటా ప్రకారం అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం 325 అడుగుల (99 మీటర్ల) ఎత్తులో ఎగురుతోంది. ఈ లెక్కల్లో 25 అడుగుల వరకు ఎర్రర్ మార్జిన్ ఉంటుంది. ఇక హెలికాప్టర్ 200 అడుగుల ఎత్తు (61 మీటర్ల) ఎత్తులో ఉంది. వీటి మధ్య దాదాపు 100 అడుగుల తేడా ఉంది. దీంతో ప్రమాదం ఎలా చోటు చేసుకొందని నిపుణులు మల్లగుల్లాలు పడుతున్నారు.

అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బ్యూరో సభ్యుడు టాడ్ ఇన్మాన్ మాట్లాడుతూ హెలికాప్టర్ బ్లాక్ బాక్స్ నుంచి డేటాను రికవరీ చేశాక మరింత స్పష్టత వస్తుందని చెప్పారు. వాస్తవానికి టవర్ డేటాను కొన్ని సందర్భాల్లో నమ్మలేమని వెల్లడించారు. ఈ ప్రమాదం తర్వాత రెండింటి శకలాలు పొటోమాక్ రివర్లో పడిపోయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 42 మృతదేహాలను వెలికి తీశారు. దాదాపు మూడు వందల మంది అక్కడ శకలాల వెలికితీతలో పాల్గొంటున్నారు.

### ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్స్‌లో సిబ్బంది కొరత

ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్ ట్రాఫిక్ వ్యవస్థ అమెరికాలో ఉంది. ఆ దేశంలో 313 ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్స్ ఉన్నాయి. కానీ, 285 కేంద్రాల్లో ఫెడరల్ ఏవియేషన్ అడ్మిన్‌స్ట్రేషన్ సూచించిన దాని కంటే సిబ్బంది తక్కువగా ఉన్నారు. వీటిల్లో 73 చోట్ల నాలుగో వంతు సిబ్బంది తక్కువ ఉన్నారు.

ప్రమాదానికి గురైన ఆర్మీ హెలీకాప్టర్లో ఉన్న మూడో పైలట్ ఓ మహిళగా తేలింది. ఆమె పేరు కెప్టెన్ రెబకా ఎం లొబాచ్గా గుర్తించారు. 12వ ఏవియేషన్ బెటాలియనుకు చెందిన ఆమె.. బైడెన్ హయాంలో శ్వేతసౌధంలో సోషల్ ఎయిడ్ విభాగంలో కూడా పనిచేశారు. ఇటీవల ప్రెసిడెన్షియల్ మెడల్ కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు.

జనవరి 30న పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్ పోర్టు రన్వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండింట్లో ఉన్న వారు మొత్తం ప్రాణాలు కోల్పోయారు.

## ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా ఇయల్ జమీర్

ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ఈమేరకు దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. 'ఇజ్రాయెల్ ఆర్మీ తదుపరి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కాట్జ్ సంయుక్తంగా ఆయనను ఎంపిక చేశారు' అని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.



2023 అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల్లో టెల్‌అవీవ్ పౌరులు 1,200 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మిలిటెంట్ సంస్థ దాడిని నిరోధించడంలో భద్రతా వైఫల్యానికి బాధ్యత వహిస్తూ.. ఇజ్రాయెల్ సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ స్టాఫ్) లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవీ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇజ్రాయెల్ తన కొత్త సైన్యాధిపతిని ప్రకటించింది. ఈ సందర్భంగా హలేవీ నూతన సైన్యాధిపతి ఇయల్‌కు అభినందనలు తెలిపారు.

## అమెరికా ప్రతిపాదనలను తిరస్కరించిన అరబ్ దేశాలు

ఇజ్రాయెల్ భీకర దాడులకు గాజా అతలాకుతలమైంది. పౌరుల జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఆ ప్రాంతమంతా శిథిలాలతో నిండిపోయింది. ఈక్రమంలోనే నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు ఆశ్రయం కల్పించాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనలను అరబ్ దేశాలు తిరస్కరించాయి. "పాలస్తీనీయులకు పునరావాసం కల్పించడానికి చేసే ప్రణాళికను మేం అంగీకరించలేం. ఎందుకంటే.. అలా చేసినట్లయితే ఆయా ప్రాంతాల్లోని స్థిరత్వాన్ని ఇది దెబ్బతీసే అవకాశం ఉంటుంది. ఇప్పుడు కొనసాగుతున్న సంఘర్షణ విస్తరించే ప్రమాదమూ లేకపోలేదు. తద్వారా ప్రజలకు శాంతియుతంగా జీవించడం కష్టంగా మారుతుంది" అని ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, పాలస్తీనా అథారిటీ, అరబ్ లీగ్‌లు సంయుక్తంగా ప్రకటన చేశాయి.

"ఇజ్రాయెల్ దాడులతో గాజా శిథిలాల కుప్పగా మారి.. ప్రతీది నాశమైంది. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అందువల్ల వారికి ఆశ్రయం కల్పించేందుకు అరబ్ దేశాలతో కలిసి వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని భావిస్తున్నా. అక్కడ వారంతా ప్రశాంతంగా జీవించగలరు. ఈ పునరావాసం తాత్కాలిక కాలానికే పరిమితం కావచ్చు.. లేదా దీర్ఘకాలం కొనసాగొచ్చు" అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా స్పందించిన అరబ్ దేశాలు ఆయన ప్రతిపాదనను తిరస్కరించాయి.



# మన అమ్మాయిలు.. విశ్వ విజేతలు

## అండర్ 19 టీ20 మహిళల ప్రపంచ కప్ భారత్ కైవసం

## ఫైనల్‌లో సౌతాఫ్రికాపై ఘన విజయం

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ తెలుగమ్మాయి గొంగడి త్రిష

మరోసారి ఐసీసీ అండర్ 19 టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్ అవతరించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (44) తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ విజయంతో వరుసగా రెండో సారి అండర్ 19 టీ20 ప్రపంచ కప్ టైటిల్ ను ఖాతాలో వేసుకుంది భారత్. 83 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. అవలీలగా లక్ష్యాన్ని ఛేదించింది. గొంగడి త్రిష (33 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 44) అదిరే ప్రదర్శన చేసింది. మరో ఓపెనర్ కమలిని (8) నిరాశపరిచింది. కౌలా రేనెకె ఆమె వికెట్ తీసింది. అనంతరం వన్ డౌన్ బ్యాటర్ గా వచ్చిన సనికా చల్కే(26)తో దూకుడుగా ఆడుతూ గొంగడి త్రిష కలిసి స్కోరు బోర్డును పరుగుపెట్టించింది.

ఈ తుది పోరులో మొదట టాస్ నెగ్గి బ్యాటింగ్ కు దిగిన దక్షిణాఫ్రికాను భారత బౌలర్లు బెంబేలెత్తించారు. దీంతో 20 ఓవర్లలో కేవ లం 82 పరుగులకే కుప్పకూ లింది సౌతాఫ్రికా. ఆ జట్టులో వాన్ వూరస్ట్ (18 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 23) చేసిన పరుగులే టాప్ స్కోర్. జెమ్మా బోథా (16), డైరా రమ్లాకన్ (3), ఫే కౌలింగ్ (15), కౌలా రేనెకె (7), కరాబో మెసో (10) నిని (2) పరుగులు చేశారు. భారత బౌలర్లలో తెలుగమ్మాయి గొంగడి త్రిష మరో తన స్పిన్ మాయాజాలంతో అదరగొట్టింది. ప్రత్యర్థి బ్యాటర్లను బోల్తా కొట్టించింది. తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 15 పరుగులే ఇచ్చి 3 వికెట్లు తీసింది. వైష్ణవి శర్మ 2, ఆయుషి శుక్లా 2, పరుణిక 2 తలో రెండు వికెట్లు తీశారు. షబ్నమ్ ఒక వికెట్ దక్కించుకుంది.

***త్రిష సంచలనం..***

తెలుగమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష (44, 3/15) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించింది. దీంతో టీమిండియా వరుసగా రెండోసారి ప్రపంచకప్ విజేతగా అవతరించింది. అయితే ఈ టోర్నీలో మన అమ్మాయిల అసాధారణ ప్రదర్శనతో కొన్ని రికార్డులు నమోదయ్యాయి. అవేంటంటే?

తన సంచలన ఆల్ రౌండ్ ప్రదర్శనతో గొంగడి త్రిషకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు దక్కింది. అంతకుముందు ఇటీవల జరిగిన ఆసియా కప్‌లోనూ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచింది త్రిష.




ఈ టీనేజ్ సెన్సేషన్ 110 పరుగులు చేసి.. మహిళల అండర్ 19 ప్రపంచ కప్ చరిత్రలో మూడంకెల స్కోరు సాధించిన తొలి ప్లేయర్‌గా నిలిచింది. తద్వారా సెంచరీ సాధించిన తొలి క్రికెటర్ గానూ నిలిచింది. ప్రస్తుత టోర్నీలోనూ శతకం బాదిన ఏకైక క్రికెటర్ కూడా ఆమెనే కావడం విశేషం. ఈ టోర్నీలోని అన్ని మ్యాచుల్లో వరుసగా 4,27,49,40,110,35,44 స్కోర్లు చేసింది త్రిష. మొత్తంగా 77.25 సగటుతో 309 పరుగులు సాధించి.. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ లోనూ చెలరేగి, 7 వికెట్లతో అదరగొట్టింది. సానికా చాల్కే.. 95 యావరేజ్ తో అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది.

45 బౌండరీలతో ఈ టోర్నీలో అత్యధిక ఫోర్లు బాదిన క్రికెటర్ గానూ నిలిచింది త్రిష. అలానే 5 సిక్స్ లు బాది అత్యధిక సిక్స్ లు బాదిన జాబితాలో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ టోర్నీలో కమిలిని అత్యధిక హాఫ్ సెంచరీలు (2) బాదిన ప్లేయర్ గా నిలిచింది.



# అభిషేక్ శర్మ సూపర్ సెంచరీ

## - ఐదో టీ 20లో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్

## - 150 పరుగులతో భారత్ భారీ విజయం

ఐదో టీ20 మ్యాచ్ లోనూ ఇంగ్లాండ్ టీమ్ ఓటమిని మూటగట్టుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా అభిషేక్ సూపర్ సెంచరీతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 247 పరుగులు చేసింది. భారీ లక్ష్య ఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లీష్ జట్టు.. భారత బౌలర్ల దెబ్బకు కుదేలైంది. వరుస ఓవర్లలో వికెట్లను కోల్పోయింది. 10.3 ఓవర్లలోనే 97 పరుగులకు ఆలౌటయ్యింది. దీంతో టీమిండియా 150 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్ ను 4-1 తేడాతో విజయవంతంగా ముగించింది.

ఇంగ్లాండ్ జట్టులో దూకుడుగా ఆడిన ఫిల్ సాల్ట్ 55(23 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 55 పరుగులు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతడు 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ అతడి దూకుడికి శివమ్ దూబె అడ్డుకట్ట వేశాడు. అతడు.. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.

ఆ తర్వాత జాకబ్ బెతల్ 10(7 బంతుల్లో 1 సిక్స్ సాయంతో 10) మాత్రమే రెండంకెల స్కోర్ చేశాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమైపోయారు. హ్యారీ బ్రూక్ 2(4), లివింగ్‌స్టన్ 9(5), బ్రైడన్ కార్స్ 3(4), ఓవర్టన్ 1(3) నామమాత్రపు స్కోర్లు చేశారు.

ఇక రీఎంట్రీ ఇచ్చాక తనకు వచ్చిన రెండో అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు మహ్మద్ షమీ. అతడు మూడు వికెట్లతో చెలరేగాడు. బ్యాటింగ్ లో సెంచరీతో చెలరేగిన అభిషేక్ శర్మ.. బౌలింగ్ లోనూ రెండు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి, శివమ్ దుబే కూడా తలో రెండు వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.



అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమిండియాలో అభిషేక్ శర్మ సెంచరీతో మెరిశాడు. 37 బంతుల్లోనే 270.3 స్ట్రైక్ రేట్ తో మెరుపు సెంచరీ చేసిన అతడు.. మొత్తంగా 7 ఫోర్లు, 13 సిక్స్ లతో 54 బంతుల్లో 135 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 9 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. తిలక్ (24), శి వమ్ దూబె (30) తప్ప ఇతర బ్యాటర్లు అంతగా రాణించలేదు. సంజూ శాంసన్ (16), హార్దిక్ పాండ్య (9), రింకూ సింగ్ (9), సూర్య కుమార్ యాదవ్ (2), అందరూ విఫలమయ్యారు. చివర్లో అక్షర్ (15) కూడా నిరాశపరిచాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో కార్స్ 3 వికెట్లు పడగొట్టగా, మార్క్ వుడ్ 2, ఆర్చర్, రషీద్, ఒవర్టన్ తలో వికెట్ దక్కించుకున్నారు.

# కిర్రాక్ లుక్‌తో అనుపమ



టిల్లు స్క్వేర్‌తో ఒక్కసారిగా పాపులర్ అయిన అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ కన్నా ముందు మంచి మంచి సినిమాలో నటించింది. కానీ ట్రెడిషనల్‌గా కనిపించడంతో అనుపమ పరమేశ్వరన్ అంతగా హైలెట్ అవ్వలేదు. కానీ టిల్లు స్క్వేర్ మాత్రం అమ్మడు ఫేట్ మార్చేసింది. టిల్లు స్క్వేర్ తర్వాత అనుపమకు వరస అవకాశాలు క్యూ కట్టాయి.

అతి త్వరలోనే పరదా సినిమాతో ఆడియన్స్‌ను పలకరించేందుకు రెడీ అవుతుంది. ఇక సోషల్ మీడియాలో కొన్నాళు ‿గా గ్లామర్ ఫోటో షూట్స్‌తో యాక్టీవ్‌గా కనిపిస్తున్న అనుపమ తాజాగా షేర్ చేసిన లుక్ చూస్తే మతిపోవడం కాదు.. కిర్రాక్ లుక్‌లో అనుపమ అంటారు. బ్లాక్ అవుట్ ఫిట్‌లో అనుపమ లూజ్ హెయిర్‌తో అద్దరగొట్టేసింది.

## మహేష్ సినిమా షూట్‌కి గ్యాప్ ఇచ్చిన ప్రియాంక



దర్శకధీరుడు రాజమౌళి - మహేష్ బాబు సినిమాను హాలీవుడ్ స్థాయిలో నిర్మించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది, ప్రియాంక చోప్రా కూడా ఇందులో నటిస్తోంది. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్నట్టు సమాచారం. ఐతే, ఈ సినిమా చిత్రీకరణ నుండి విరామం తీసుకున్న ఆమె, తన సోదరుడు సిద్ధార్థ్ చోప్రా వివాహం కోసం ముంబైకి వెళ్తూ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కనిపించింది.

కాగా ప్రియాంక చోప్రా లేకపోయినా, సినిమా చిత్రీకరణ మాత్రం కొనసాగుతుంది. షెడ్యూల్ యథావిధిగా కొనసాగేలా రాజమౌళి, మహేష్ బాబుతో కూడిన సన్నివేశాలను ప్లాన్ చేశారు. ప్రియాంక అతి త్వరలో తిరిగి వచ్చి షూటింగ్ లో జాయిన్ అవుతుందట. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశాను' అంటూ చెప్పుకొచ్చారు. కాబట్టి రాజమౌళి - మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఉండబోతుంది.

## ముహూర్త కార్యక్రమాలతో లక్కీ భాస్కర్ కొత్త సినిమా



మళయాళ సినిమా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగులో కూడా అద్భుతంగా రాణిస్తున్న సంగతి తెలిసిందే. మహానటి సినిమా నుంచి మొన్న లక్కీ భాస్కర్ వరకు వరుస హిట్స్ ని తాను అందుకోగా తెలుగులో మంచి నిలకడ కనబరుస్తూ వచ్చాడు. ఇక లేటెస్ట్ గా లక్కీ భాస్కర్ తర్వాత తెలుగులో మరో తెలుగు సినిమా మొదలైంది. అదే "ఆకాశంలో ఒక తార".

దర్శకుడు పవన్ సాధినేని తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఎపుడో అనౌన్స్ అయ్యింది కానీ ఈ సినిమా ఫైనల్ గా నేడు సినిమా ముహూర్త కార్యక్రమాలతో మొదలైనట్టుగా మేకర్స్ రివీల్ చేశారు. నేడు హైదరాబాద్ లోనే దిగ్గజ నిర్మాతలు అల్లు అరవింద్, సి అశ్వినీదత్ అలాగే సురేష్ బాబు లాంటి వారు ఈ సినిమా లాంచ్ కి వచ్చారు. మరి ఈ చిత్రాన్ని మేకర్స్ పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కిస్తుండగా ఈ సినిమాలో కొత్త హీరోయిన్ గా నటించనున్నట్టు తెలుస్తుంది.